
## సాహితీ లోకానికి సుర(వరం) కాంతిరేఖలు ప్రసరింపచేసిన

# సురవరం ప్రతాపరెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మట్టిలో పుట్టిన మహనీయుడు ప్రముఖ రాజకీయ, సాంఘీక చైతన్య దీప్తి పూర్వ వర్తమాన కవులకు వారి రచనలు మార్గనిర్దేశకం అవుతున్నాయి.

సురవరం ప్రతాపరెడ్డి గారు 1896 మే 28న పాలమూరు జిల్లా ఇటిక్యాలపాడు గ్రామంలో రంగమ్మ, నారాయణరెడ్డి పుణ్యదంపతులకు జన్మించాడు. ప్రతాపరెడ్డి చిన్నప్పడే వాళ్ళ నాన్న మరణించడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఉన్నత చదువులు పూర్తి చేసుకుని విద్యాభ్యాసం పూర్తిచేసి అతను 1916లో పద్మావతి గారిని వివాహం చేసుకుని తదనంతరం సంతానం కలిగింది.

సురవరం ప్రతాప్ రెడ్డి గారు హైదరాబాద్ లో కొంత కాలం ఉద్యోగం చేశారు. సురవరం గారు చదువుతున్నప్పడే నాటి జాతీయ ఉద్యమానికి ఆకర్షితులైనారు.

గ్రంథాలయ నిర్వాహకులుగా లైబ్రరీని అభివృద్ధి చేస్తూ విద్యార్థుల భాషాభివృద్ధికి విశేషమైన కృషి చేశారు. సురవరం గారు కొంతకాలం పాటు న్యాయవాద వృత్తిలో కొనసాగారు.

సురవరం గారికి అనేక భాషలు తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఫారసీ, ఆంగ్ల భాషలలో ప్రావీణ్యం కలిగినవారు. 1926లో గోలకొండ పత్రికను ఏర్పాటు చేసి తెలంగాణ భాషా సాంస్కృతికి తోడ్పడుతూ గోలకొండ పత్రిక సంపాదకీయులుగా పని చేస్తూ నిజాం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ప్రతాప్ రెడ్డి గారు ఆంధ్రలో ఒక సాహిత్య సభకు హాజరు అవగా తెలంగాణలో కవులే లేరని వారికి సాహిత్యం రాదని ఆంధ్ర పండితుడు అవహేళన మాట్లాడితే దాంతో గోలకొండ కవుల సంచిక అనే సంకలనాన్ని తీసుకు వచ్చి తెలంగాణ కవులు మీ కవితలు పంపుడని ప్రకటిస్తే దాదాపు 350 మంది కవులతో సంకలనాన్ని 1934లో ప్రచురించారు.

తెలంగాణ గ్రంథాలయోద్యమంలో ప్రతాపరెడ్డి ప్రముఖమైన పాత్ర పోషించారు సురవరం ప్రతాప్ రెడ్డిగారు.



1942 ఆంధ్ర గ్రంథాలయ మహాసభకు, 1943 ఖమ్మం గ్రంథాలయ సభకు అధ్యక్షత వహించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తుకు అధ్యక్షుడిగా కూడా 1944లో బాధ్యతలు నిర్వహించారు.

తదనంతరం ప్రజావాణి పత్రికను 1951లో స్థాపించి రాజకీయాలపై ఆసక్తితో వనపర్తి నియోజకవర్గం నుండి 1952లో అసెంబ్లీకి వెళ్ళారు.

సురవరం ప్రతాప్ రెడ్డిగారు రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు 1955లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి గారు రచనలు చేస్తూ ప్రజలను చైతన్య వంతులను చేశారు.

సురవరం గారు పండితుడిగా, ఉద్యమకారుడిగా, పరిశోధకుడిగా, సంపాదకుడిగా తెలుగు ప్రజలకు తను చేసిన సేవలు అపారమైన. సురవరం ప్రతాప్ రెడ్డి గారు 1953 ఆగస్టు 25న కన్నుమూశారు.

అతని సేవలకు గుర్తింపుగా మహనీయుల పక్కన ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహము ఏర్పాటు చేశారు అదే విధంగా ఈ మధ్యకాలంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీకి వైతాళికుడు సురవరం ప్రతాప్ రెడ్డిగారి పెట్టడం హర్షణీయం మన తెలంగాణకు భాషా సాంస్కృతికి తగిన గుర్తింపు లభించిందని చెప్పవచ్చు.

మిద్దె సురేష్

కవి, వ్యాసకర్త

9701209355

